# ప్రసంగము 4

# గ్రహింపలేని రెండు సత్యాలు

## (హోషేయ 11-13)

సామెతలు 30:18లో జ్ఞాని ఇలా చెప్తున్నాడు, “నా బుద్ధికి మించినవి మూడు కలవు. నేను గ్రహింపలేనివి నాలుగు కలవు” గ్రహింపలేనివి నాల్గింటిలో నాలుగోది “కన్యకతో పురుషుని జాడ” (సామెతలు 30:19డి). హోషేయ 11-13లో ప్రేమను గురించిన రెండు సత్యములు మన గ్రహింపునకు అతీతముగా కనబడుతున్నాయి: (1) మానవుల యెడల దేవునికున్న విస్తార ప్రేమ మరియు (2) దేవుని ప్రేమకు మానవులు స్పందించే విధానం, అవిధేయత, కృతజ్ఞత ఈ వాక్యంలోని దేవుని ప్రేమ నిజానికి తన పాత నిబంధన జనులైన ఇశ్రాయేలీయులను గురించినదే అయినా, అందులోని సత్యము దేవుని ప్రేమ ఈనాటి లోకమునకు ఎలా సంబంధించి యుందో చెప్తుంది.

### దేవుని ప్రేమ యొక్క వ్యాప్తి

మానవుల యెడల దేవునికున్న ప్రేమ మన గ్రహింపునకు అతీతమైనదని దేవుని ప్రేమను గురించిన వివరాన్ని హోషేయ అందిస్తున్నాడు. “ఇశ్రాయేలు బాలుడై యుండగా నేను అతని యెడల ప్రేమ కలిగి నా కుమారుని ఐగుప్తు దేశములోనుండి పిలిచితిని” (11:1) అని అతడు చెప్తున్నాడు.

ఇశ్రాయేలు యెడల దేవుని ప్రేమ మరియు ఆ ప్రేమకు ఇశ్రాయేలు ప్రతిస్పందన లేదా తిరస్కరణను (అలాగే అందుకు ఫలంగా శిక్ష) గురించి హోషేయ విభిన్న వివరణలను ఇస్తున్నాడు. నిజానికి దేవుడు తనతో తానే సంభాషించుకున్నట్లుగా 11వ అధ్యాయం కనబడుతుంది. దేవుడు తన ప్రజలను ఎంతగా ప్రేమించాడో చెప్పిన తరువాత వారు ఆయన్ను ఎలా తిరస్కరించారో చెప్తున్నాడు. “ఇశ్రాయేలు బాలుడై యుండగా నేను అతని యెడల ప్రేమ కలిగియున్నాను”; అని దేవుడు 11:1లో చెప్తున్నాడు. కానీ 11:2లో “ప్రవక్తలు వారిని [ఇశ్రాయేలీయులను] పిలిచినను వారు మరింతగా విగ్రహారాధికులయ్యారు” అని కనబడుతుంది.

ఇశ్రాయేలు యొక్క ఆరంభ దినాలను దేవుడు జ్ఞాపకం చేస్తూ “... వారిని కౌగలించుకొనినవాడను నేనే ... స్నేహ బంధములతో వారిని బంధించి ఆకర్షించితిని” (11:3, 4) అని చెప్తున్నాడు. తరువాత “నన్ను విసర్జించినందున అష్షూరు రాజు వారి మీద ప్రభుత్వము చేయును” (11:5) అని ఆయన చెప్తున్నాడు. “ఎఫ్రాయిము, నేనెట్లు నిన్ను విడిచిపెట్టుదును? ... నా యంతరంగము మండుచున్నది” (11:8) అని అంటూ, “ఎఫ్రాయిము, వారు అబద్ధములతో నన్ను ఆవరించియున్నారు” (11:12) అని అంటున్నాడు.[1]

ఇశ్రాయేలు యెడల దేవుడు కనబరుస్తున్న ఈ వైఖరి తప్పు మార్గంలోనున్న తన కుమారుని యెడల తండ్రికి గల ప్రేమను గురించి చెప్తుంది. తానెంతగానో ప్రేమించే తన

కుమారుడు నేరము నిమిత్తం శిక్ష అనుభవింపనున్నాడని ఎరిగియున్న తండ్రి అంతరంగము ఎంతగా దుఃఖిస్తుందో మనం ఊహించవచ్చు:

*నా కుమారుడు, అతను పుట్టినప్పటి నుండి నేనతన్ని ప్రేమించాను, అతనిని నేను కౌగలించుకున్నాను, అతనికి నడకను నేర్పించాను.*

*కానీ అతడు చేసిన నేరము విషయమై దోషియయ్యాడు. అతడు నాకు, నా కుటుంబానికి అపనమ్మకముగా ఉన్నాడు. ఈ దేశము యొక్క నిబంధనలకు, ఈ సమాజపు హక్కులను అతడు అతిక్రమించాడు అతనికి శిక్ష సరైనదే.*

*ఇంకనూ అతడ్ని ఎలా వదిలి వేయగలను? నేనతన్ని ఎంతగానో ప్రేమిస్తున్నాను. అన్ని అధికారులకు అప్పగించడం అతడు ఖైదుకు వెళ్లడం చూచి నా హృదయం పగిలిపోతుంది నేనలా చేయలేను. అతడు భవిష్యత్తులో మారుతాడని నా నమ్మకం. అతడినిక విధులను ఉల్లంఘించడు. అతడ్ని ఎంతగా ప్రేమించానంటే నేను అతడ్ని పంపివేయలేను.*

*కాదు, అతడు తప్పు చేశాడు. అతడు నా మీద ప్రేమ చూపించలేదు. నేరము అతని మానివేయలేదు అతనికి శిక్ష పడాల్సిందే!*

తలిదండ్రులముగా మనం కొన్ని సార్లు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొని యుంటాము లేదా ఆ సంఘర్షణలోనున్న వారిని చూచి యుంటాము. అదే అయితే, దేవుడు ఎలా భావించాడో దాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. అయితే, దేవునికి, మనుష్యునికి కొన్ని భేదాలున్నాయి, ఇశ్రాయేలు పట్ల దేవుని ప్రేమ మరియు తప్పుడు మార్గంలోనున్న తన కుమారుని పట్ల తండ్రికున్న ప్రేమ అను ఉదాహరణకు మధ్య అంత ఖచ్చిత ఉదాహరణ కాకపోవచ్చు. అయినప్పటికి, తన ప్రియ కుమారుడైన ఇశ్రాయేలు యెడల దేవుని ప్రేమను అర్థం చేసుకునేందుకు ఇది కొంతవరకు ఉపకరిస్తుంది.

## దేవుని ప్రేమ యొక్క గుణాలు

ఇశ్రాయేలు యెడల దేవుని ప్రేమ ఎందుకంత ప్రభావితమైనది? హోషేయ గ్రంథంలో కనబడే దాని గుణాలను చూద్దాము:

(1) ఇశ్రాయేలు బాలుడుగా యుండగానే దేవుడు ప్రేమించాడు (11:1). తండ్రి యొక్క ప్రేమను పొందేందుకు ఇశ్రాయేలు ఏమీ చేయకుండగానే దేవుడు ఇశ్రాయేలును ప్రేమించాడు. నిజానికి, ఆ సమయంలో ఇశ్రాయేలు సినాయి పర్వతం యొద్ద దేవుని నిబంధనా జనముగా ఉన్నారు. బాలుడైన ఇశ్రాయేలు అప్పటికే కృతఘ్నుతను, అవిధేయతను చూపించాడు.

(2) ఇశ్రాయేలు బాలుడుగా ఉన్నప్పుడే దేవుడు ఇశ్రాయేలును నడిపించాడు (11:3, 4). తన ప్రజలకు ఆయన నడక నేర్పించాడు. తండ్రి తన చిన్ని కుమారుడ్ని సంరక్షించి, నడిపించిన రీతిగానే దేవుడు ఇశ్రాయేలును సంరక్షించి నడిపించాడు. "మహా యెండకు కాలిన అరణ్యములో నిన్ను స్నేహించిన వాడును నేనే" అని 13:5లో ఆయన చెప్తున్నాడు.

(3) మంచి తండ్రి తన పిల్లలు తిన్నారా లేదా అని పట్టించుకున్న రీతిగానే దేవుడు వారికి భోజనము పెట్టాడు (11:4).

(4) ఇప్పుడు మన గ్రహింపునకు అతీతముగా దేవుడు తన ప్రేమను ఎలా విస్తరింపజేశాడు అన్న విషయమునకు వస్తున్నాము. ఇశ్రాయేలు ఎన్ని తప్పులు చేసినను

దైవిక న్యాయం ప్రకారం ఇశ్రాయేలు శిక్ష నొందాలి – అన్న ఆయన ఆజ్ఞ ఉన్ననూ – దేవుడు ఎంతో బాధతో ఇలా అంటున్నాడు,

> ఎఫ్రాయిమూ, నేనెట్ల నిన్ను విడిచిపెట్టుదును?
> ఇశ్రాయేలూ, నేను నిన్ను ఎట్లు విసర్జింతును?
> అద్మాను వలె నేను నిన్ను ఎట్లు చేతును?
> సెబోయిమునకు చేసినట్లు నీకు ఎట్లు చేతును?
> [మరో మాటలో: నేను నిన్ను ఎలా నశింప చేయగలను?]
> నా మనస్సు మారినది, సహింపలేకుండ నా యంతరంగము మండుచున్నది (11:8).

హృదయం పగిలిన దేవుని యొక్క ఆవేదన ఇది. ఇశ్రాయేలు నాశనము నొందవలసియున్నదే. ఆయన దాన్ని నాశనం చేస్తానని అన్నాడు. కాని దేవుడు తన ప్రజలను ఎంతగానో ప్రేమించాడు కాబట్టి ఇశ్రాయేలును నాశనం చేయడం ఆయనకు ఇష్టం లేదు.

(5) దేవుని ప్రేమ ఎంత గొప్పదంటే, ఆయన పునరుద్ధరణ సమయాన్ని చూస్తున్నాడు. అప్పుడాయన "ఎఫ్రాయిమును మరల లయపరచడు," ఉగ్రతతో రాడు, వారి దేశమునకు వారిని మరల రప్పిస్తాడు (11:9–11). ఈ దేశమునకే దేవుడు ఎంతో చేశాడు, వారి బాల్యకాలము నుండి వారిని ప్రేమించాడు. వారు ఆయనకు తిరుగుబాటు చేసినా ప్రేమించాడు. ఈ అవిధేయులైన తిరుగుబాటు దారులైన ప్రజలు అష్షూరు వారిచే – నాశనం చేయబడినను దేవుడు వారిని మరలా పునరుద్ధరించి ఆశీర్వదిస్తాడు!

ఇశ్రాయేలు యెడల దేవుడు చూపించిన ప్రేమను మనం ఏమని పిలుస్తాము? "ఇది మన గ్రహింపునకు అతీతమైనది." ఈ ప్రేమ దేవునికి మాత్రమే సాధ్యము. ఆయన అంత ప్రేమను చూపించగలడు ఎందుకుంటే ఆయన ఇలా చెప్తున్నాడు, "నేను మీ మధ్య పరిశుద్ధ దేవుడను గాని మనుష్యుడను కాను" (11:9). హోషయ దినములో ఆయన ఇశ్రాయేలు యెడల చూపించిన ప్రేమ ఇది.

## దేవుని ప్రేమకు క్రొత్త నిబంధన వర్ణన

ఏడు లేదా ఎనిమిది ఏళ్ళ తరువాత క్రొత్త నిబంధన కాలంలో దేవుని ప్రేమ మరోసారి చూపబడింది. శతాబ్దాలు మారినా మానవా నైజం మారలేదు. ప్రజలింకనూ దేవునిపై తిరుగుబాటు దారులుగానే ఉన్నారు. మరయితే తిరుగుబాటుదారులైన పాపులైన ఈ మనుష్యుల గురించి దేవుడు ఎలా భావిస్తుంటాడు? "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16ఏ; KJV). అయితే ప్రజలు ఆ బహుమానాన్ని పొందేందుకు అర్హులేనా? కాదు! దేవుని ప్రేమ ఏ అర్హత కోరినిది. కృప ద్వారా మనకు రక్షణనందిస్తున్నాడు. ఆయన తన కుమారుడుని – లోకంలో జీవించడానికి ఇయ్యలేదు గాని, అవిధేయులైన, కృతజ్ఞతలేని ప్రజల నిమిత్తం సిలువలో ఘోరంగా చనిపోయేందుకు ఇచ్చాడు. అటువంటి ప్రేమను ఏమంటాము? ఇది "మన గ్రహింపునకు అతీతమైన ప్రేమ."

ఎఫెసీయులు "ప్రేమయందు వేరుపారి స్థిరపడి సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు, పొడుగు, లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమును మించిన క్రీస్తు

ప్రేమను తెలుసుకొనుటకును తగిన శక్తిగలవారు కావలెనని ప్రార్థిస్తున్నప్పుడు" ఇదే రకమైన ప్రేమను గురించి చెప్తున్నాడు (ఎఫెసీయులకు 3:18, 19ఎ). "జ్ఞానమునకు మించిన దేవుని ప్రేమను" మనము ఎరిగియుండాలి. గ్రహింపశక్యము కాని దేవుని ప్రేమను మనం గ్రహించాలి ఎంతో లోతైన దేవుని ప్రేమను కొలిచే ప్రయత్నం చేయాలి. పాపుల పట్ల దేవుని ప్రేమ ఎంతో గొప్పది. ఆయన ప్రేమ యొక్క "వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తులలో" మనం కొంచెం మాత్రమే గ్రహించగలము!

## దేవుని ప్రేమకు మనుష్యుని ప్రేమలేని ప్రతిస్పందన

హోషేయ 11-13లో కనబడే రెండవ లోతైన సత్యము దేవుని ప్రేమకు ఇశ్రాయేలు ఏ విధంగా ప్రతిస్పందించింది అన్నదే!

దేవుని చేత ఎంతగానో ప్రేమించబడిన ప్రజల నుండి మనం ఏం ఆశించవచ్చు? వారు తిరిగి దేవున్ని ప్రేమించాలని ఆశించగలమా? దేవుడు ఇశ్రాయేలుకు ఎంతో చేశాడు కాబట్టి తిరిగి ఇశ్రాయేలు ఆయనను స్తుతించి, ఆరాధించి, గౌరవించాలని మనం ఆశించగలమా? దేవుని చేత ఎంతగానో ఆశీర్వదించబడిన వీరు ఆయన పట్ల కృతజ్ఞత గలిగి, వారి క్రియల్లో దానిని చూపుతూ, ఆయన విధులకు విధేయులై ఉండాల్సింది.

ఎంతో ప్రేమించబడిన వారి నుండి సాధారణంగా మనం ఆశించేది అదే! దురదృష్టవశాత్తు ఆ ప్రజలు తమను ప్రేమించు వాని యెడల అలా స్పందించలేదు. ఎన్నోసార్లు, మనం ఈ విషాద స్పందనలను చూస్తాము.

- ఒక పిల్లవాడు తన తల్లిదండ్రుల చేత ఎంతో ప్రేమించబడ్డాడు. అతడు కోరిందల్లా ఇచ్చేందుకు వారు ఎన్నో త్యాగలు చేశారు. కాని అతడు పెద్దయిన తరువాత, వారి నుండి, వారి బోధనల నుండి తిరిగి పోయాడు. ఎన్నో విధాలుగా అతడు వారిని దోచుకుని, గాయపరచాడు కూడాను.[2]
- ఒక రాజు తాను ప్రేమించిన కుమారుడైన యువరాజు కోరినవన్నీ ఇచ్చాడు. ఒక రోజు తానే రాజును కానున్నానని కొడుకుకు తెలుసు. రాజు తనకు చేసిన దంతా మరచి, తన వంతు కోసం ఓర్పువహించకుండా, రాజును చంపి రాజ్యం సంపాదించు కొందును అని అనుకున్నాడు. అందుకని తనను ఎంతో ప్రేమించి, ఎంతో చేసిన తండ్రిని చంపి వేంటనే రాజు అయిపోవాలనుకున్నాడు.
- ఒక దేశం, తన పౌరులకు స్వాతంత్రం, సమృద్ధి, ఇతర ఆధిక్యతలనిచ్చి ఆశీర్వదించింది. అయితే ఆ దేశపు ఆశీర్వాదంలో ఎదిగిన వ్యక్తి తన స్వంత దేశం మీదనే తిరుగబడి తనకు అన్నీ ఇచ్చిన దేశంపై నియంతలా వ్యవహరిస్తాడు.
- ఒక భర్త లేదా భార్య తన భాగస్వామి విషయంలో నమ్మకముగా ఉండి వారి యెడల ప్రేమగా శ్రద్ధ వహిస్తూ సంతోషకరమైన కుటుంబాన్ని కట్టుకుంటారు. అయితే ఆ ప్రయత్నాలన్నీ మాని ప్రేమలేని హృదయం కలిగి వివాహ సంబంధంలో అపనమ్మకముగా ఉంటారు.

**ఇశ్రాయేలు ఎలా స్పందించింది?**

హోషేయ దినములలో దేవుడు ఎంతగానో ప్రేమించిన ప్రజలు ఆయన నుండి వెనుదిరిగిపోయి కృతజ్ఞత, ప్రేమ లేకుండా ప్రతిస్పందించింది. ఈ వివరణలను హోషేయ 11-13లో మనం చూడగలం:

1. *విగ్రహారాధన* - ఇశ్రాయేలు బాలుడుగా ఉండగానే దేవుడు ప్రేమించాడు అయితే ఇశ్రాయేలు బయలుకు బలులు అర్పించింది (11:1, 2). దేవుడు ఎంతో కృపతో ఆశ్చర్యకరంగా అందించిన విడుదలను వారు మరచిపోయి దేవున్ని గాక విగ్రహాలను ఆరాధించారు (12:11; 13:1, 2).
2. *అవిధేయత* - దేవుడు ఎఫ్రాయిమునకు "నడక నేర్పించాడు," "స్వస్థపరిచాడు," "నడిపించాడు," "స్నేహబంధములతో ఆకర్షించాడు," "భోజనం పెట్టాడు." కానీ దేవుని ప్రేమకు ఇశ్రాయేలు అబద్ధములు, మోసముతో ప్రతిస్పందించింది (11:3-7). దేవుని వ్యవహారాల్లో ఆయన నమ్మకత్వాన్ని వారు గుర్తించలేదు. అందుకనే ఇతరులను మోసం చేయుటకు వారు అన్యాయపు త్రాసును వాడుక చేశారు (13:16).
3. *వంచన* - దేవుడు ఇశ్రాయేలు ఎంతగా ప్రేమించాడంటే, ఆ దేశమును విడిచిపెట్టి, దాన్ని నాశనం చేయుటకు ఆయన హృదయం పగిలిపోయింది. కానీ దేవుని ప్రేమకు ఇశ్రాయేలు అబద్ధములు, మోసముతో ప్రతిస్పందించింది (11:8-12). దేవుని వ్యవహారాల్లో ఆయన నమ్మకత్వాన్ని వారు గుర్తించలేదు. అందుకనే ఇతరులను మోసం చేయుటకు వారు అన్యాయపు త్రాసును వాడుక చేశారు (12:7).
4. *పాపయుక్తమైన సంబంధాలు* - వారు దేవుని కాపుదలను విస్మరించి, అన్యదేశాలనుండి ప్రత్యేకించి అష్షూరు, ఐగుప్తుల సహాయాన్ని వారు కోరారు (12:1).
5. *గర్వం* - వారు దేవుని ఆశీర్వాదాల విషయంలో అంధులై, వారనుకున్న దంతయూ వారే సాధించారన్నట్లు గర్వించి మొండి వారయ్యారు (12:8).

ఇశ్రాయేలు యొక్క కృతఘ్నత, తిరుగుబాటు దనాన్ని హోషేయ ఇలా చెప్తున్నాడు:

> మీరు ఐగుప్తు దేశములోనుండి వచ్చినది మొదలుకొని యెహోవానగు నేనే మీ దేవుడను; నన్ను తప్ప నీవు ఏ దేవునిని ఎరుగవు, నేనే తప్ప రక్షకుడను లేడు. మహా యెండకు కాలిన అరణ్యములో నిన్ను స్నేహించిన వాడను నేనే. తరువాత వారికి మేత దొరకగా వారు తిని తృప్తి పొందిరి; తృప్తి పొంది గర్వించి నన్ను మరిచిరి. కాబట్టి నేను వారికి సింహము వంటి వాడనైతిని ... . ఇశ్రాయేలూ, నీ సహాయకర్తనగు నాకు విరోధివై నిన్ను నీవే నిర్మూలము చేసికొనుచున్నావు (13:4-7ఎ, 9).

హోషేయ మాటలను, చారిత్రిక విషయాలను గమనించినప్పుడు "వారు ఎలా చేయగలిగారు? దేవుని చేత ఎంతో ఆశీర్వదించబడిన ఇశ్రాయేలు ఇంత కృతఘ్నత కలిగి ఆయన మీద ఎలా తిరుగుబాటు చేయగలిగింది? వారిని ఎంతో ప్రేమించిన వానినుండి

వారెలా వెనుదిరుగ గలిగారు?" అని ఆశ్చర్యపోతాము. ఇటువంటిది ఎలా చేసారో అర్థం కాదు. ఇది మన గ్రహింపునకు అతీతమైనది? ఇదేమీ అర్థం కాదు!

**మనం ఎలా ప్రతిస్పందించాలి?**

మన సంగతి ఏమిటి? ఇప్పుడు హోషేయ కాలం నుండి క్రొత్త నిబంధన కాలమునకు గాకుండా ప్రస్తుతానికి వద్దాము.

*దేవుడు మన కోసం ఏం చేశాడు?* (1) ఇశ్రాయేలు వలెనే దేవుని ప్రేమను పొందేయందుకు మనం ఏమీ చేయకుండానే దేవుడు మనలను ప్రేమించాడు; "మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు మృతిబొందెను" (రోమీయులకు 5:8). (2) దేవుడు మనలను నడిపించాడు. ఆయన ద్వారాను, ఆయన వాక్యం ద్వారాను ఆనందంగా ఎలా జీవిస్తూ ఆయన్ను ఎలా సంతోషపెట్టాలో మనకు తెలుసు. (3) దేవుడు మనకు ఆహారాన్ని ఇస్తున్నాడు. ఆయన ద్వారానే మనకు అవసరమగు ఆహారం దొరుకుతంది. అంతకంటే ముఖ్యముగా, ఆత్మీయంగా జీవించేందుకు క్రీస్తు మనకు ఆత్మీయ పోషణను అనుగ్రహిస్తున్నాడు. (4) విశ్వాసఘాతుకురాలైన ఇశ్రాయేలును ప్రేమించిన విధముగా, మనలో దోషములు, తప్పిదములు ఉన్నా, దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు. మన పాపం దేవుని హృదయాన్ని భగ్నం చేస్తుంది ఎందుకంటే ఆయన మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు. మనలను శిక్షించవలసి వస్తే మన పట్ల దేవుని ప్రేమను బట్టి ఆయన హృదయము భగ్నమవుతుంది. (5) దేవుని చేత ఎంతగానో ప్రేమించబడే మనం ఆయన యెడల కృతఘ్నులమై, తిరుగుబాటు దారులమైయున్ననూ మన ఊహకు అందని ఆశీర్వాదాలు వాగ్దానాలను ఆయన మనకిచ్చాడు. దేవుడు మన యెడల చూపించే ప్రేమ ఎంత గొప్పది! ఇది మన గ్రహింపునకు అతీతమైనది!

*మనం ఎలా ప్రతిస్పందించాలి?* మనం కృతజ్ఞత, ఆరాధన, విధేయతతో ప్రతిస్పందించాలి. మనమలా చేస్తున్నామా? కొంతమంది సువార్తను ఎరిగియున్నా, తాము పాపులమని ఎరిగియున్నా దేవునిముందు మోకరిల్లి, సువార్తకు విధేయులు కారు. కొంతమంది తమ యెడల చూపబడిన దేవుని గొప్ప ప్రేమను ఎరిగిన క్రైస్తవులు ఆయన పట్ల అపనమ్మకముగా ఉంటూ ... ఆయన ముందుగా ఇతర విషయాలను ఉంచుతూ ... ఆయన్ను ఆరాధించకుండా ... దేవునికి ధారాళంగా ఇవ్వకుండా ... తోటివారిని వ్యర్థులుగా చూస్తూ ... ప్రతిస్పందిస్తారు. కొంతమంది కృప చేతనే రక్షింపబడి, అవిధేయులై తామే రక్షించుకున్నామంటుంటారు. "నా పనులన్నిటిలోనూ, నాలోనూ, ఏ పాపము లేదు" అని వారంటారు (హోషేయ 12:8). దేవుని ప్రేమకు ఈ ప్రతిస్పందనను ఏమనాలి? ఇది లోతైనది కదా? గ్రహింపు అసాధ్యమైనది కాదా? దేవుని ప్రేమకు మనం కృతఘ్నత, అవిదేయతతో ప్రతిస్పందిస్తే, మన ప్రతిస్పందన అర్థరహితం.

## ముగింపు

ఇశ్రాయేలు చరిత్రలో విషాదకర విషయం ఏమంటే, దేవుని ప్రేమను వారు తిరస్కరించినందుకు వారు శిక్షనొందారు:

- ఇశ్రాయేలు అష్షూరు చెరలోకి వెళ్ళిపోయారు (11:5).
- కత్తి వారి "పట్టణపు గడియలను మ్రింగివేసింది" (11:6).
- ఇశ్రాయేలు ప్రవర్తనను బట్టి వారిని శిక్షించి, "వారి క్రియలను బట్టి" దేవుడు వారికి "ప్రతికారము చేశాడు" (12:2).
- ఇశ్రాయేలు "దేవునికి బహు కోపము పుట్టించాడు," అందుకు అతడు చేసిన "నరహత్యకై దేవుడతని మీద నేరము మోపి అవమానము కలుగజేశాడు" (12:14).
- దేశం ఆత్మీయంగా చనిపోయింది (13:1).
- ఇశ్రాయేలు అంతలోనే మాయమయ్యే "ఉదయకాలపు మేఘము" వంటివాడు, ఎగిరిపోయే పొట్టు వంటివాడు, తేలిపోయే పొగవంటివాడు (13:3, 4).
- దేవుడు వారి యెడల సింహము, చిరుతపులి, పిల్లలను పోగొట్టుకున్న ఎలుగుబంటివలె ఉంటాడు. దుష్టమృగము వలె దేవుడు వారిని చీల్చివేస్తాడు (13:7, 8).
- ఇశ్రాయేలు నాశన మొందుతుంది (13:9), రాజులు, అధిపతులు నిస్సహాయులై యుంటరు (13:10, 11).
- దేవుడు ఇశ్రాయేలును పాతాళము, మృత్యువు నుండి తప్పింపడు (13:14).
- "దేవుడు పుట్టించు తూర్పుగాలి" ఇశ్రాయేలు ఊటలు, "ధననిధులు, ప్రశస్తమైన వాటిని కొల్లపెడుతుంది" (13:15).
- ఇశ్రాయేలు దేవుని మీద "తిరుగుబాటు" చేసింది కాబట్టి అది శిక్షనొందుతుంది. ప్రతిఫలంగా, ప్రజలు "కత్తి చేత" చంపబడుదురు. "వారి పిల్లలు రాళ్లకు వేసి కొట్టబడుదురు, గర్భిణి స్త్రీల కడుపులు చీల్చబడును" (13:16)!

మన గ్రహింపునకు అతీతముగా దేవుడు ఇశ్రాయేలును ప్రేమించాడు. కానీ ఇశ్రాయేలు యొక్క అపనమ్మకము, కృతఘ్నత దేశ నాశనం అయ్యేందుకు కారణమయ్యింది. అలాగే దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. కానీ ఆయన ప్రేమకు విధేయత, విశ్వాసముతో మనం ప్రతిస్పందించకుంటే, ఆయన మనలను నాశనం చేస్తాడు.

ఇశ్రాయేలు పరిస్థితి ఏ మాత్రం ఆశలేనిదా? లేదు, ప్రజలకు ఆశావాదం ఉంటే, వారు నాశనాన్ని తప్పించుకోవచ్చు. దేవుడిలా చెప్తున్నాడు,

> కాబట్టి నీవు దేవుని తట్టు తిరుగవలెను. కనికరమును, న్యాయమును అనుసరించుచు ఎడతెగక నీ దేవుని యందు నమ్మిక యుంచుము (12:6).

అలాగే, మన యెడల దేవునికున్న ప్రేమను బట్టి మనం పశ్చాత్తాపపడి, ఆయన చిత్తాన్ని చేస్తుంటే మన పాపముల ప్రతిఫలం నుండి మనం తప్పించుకోవచ్చు.

ఈ వాక్యభాగం మన గ్రహింపునకు అతీతమైన రెండు సత్యాలను గురించి చెప్తుంది: దేవుడు మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడు మరియు దేవుని ప్రేమకు కృతఘ్నత, అవిధేయతతో మనలో ఎంత మంది ప్రతిస్పందిస్తున్నాము అన్న విషయాలు. మన గ్రహింపునకు అతీతమైన మూడో విషయం ఒకటుంది. తాను పాపినని తెలిసి రక్షించబడేందుకు ఏం చేయాలో తెలిసే ఏ చర్యా తీసుకునేందుకు ఎందుకు తిరస్కరిస్తుంటారు? ఈ లోకంలో జీవితం అస్థిరం

అని తెలుసి నిత్య రక్షణకు దేవుడిస్తున్న అవకాశాన్ని అందుకునేందుకు ఇంకా ఎందుకు ఆలోచిస్తుంటారు? అది అర్థం కాదు.

దేవుడు మననుండి ఏం ఆశిస్తున్నాడో ఎరిగియుండి ఆయనకు లోబడుదాము. రక్షణ లోకి ప్రవేశింపనివారు దేవుని నుండి ఎడబాటుకు కారణమైన తమ పాపములను ఒప్పుకుని (యెషయా 59:2; రోమీయులకు 3:23) ఆయన కుమారుడైన క్రీస్తు యేసునందు నమ్మిక యుంచాలి (రోమీయులకు 10:9). ఈ రక్తమే పాపములను కడిగివేస్తుంది (1 యోహాను 1:7). ఇది బాప్తిస్మం పొందుట ద్వారా పూర్తి అయి (అపొస్తలుల కార్యములు 22:16) నమ్మకమైన క్రైస్తవ జీవితాన్ని జీవించడం ద్వారా కొనసాగుతుంది (ప్రకటన 2:10). మనం క్రీస్తు కొరకు జీవిస్తుండగా, మన చుట్టునున్న వారికి ఆయన రక్షణను అందించుదాము!

---

సూచనలు

[1]హోషేయ 11 యొక్క సందేశమును ప్రభావాత్మకంగా అందించాలంటే, ఇద్దరు చదవాలి, ఒకరు దేవుని ప్రేమను గురించి వాక్యం చదువుతుండగా, మరొకరు మనుష్యుని ప్రతిస్పందనను గురించిన వాక్యం చదవాలి. [2]తమ తల్లిదండ్రులను నిరుత్సాహపరచిన కృతజ్ఞతలేని పిల్లలను గురించి రెండు ఉదాహరణలు. దావీదు కుమారుడైన అబ్షాలోము (2 సమూయేలు 15–18) మరియు తప్పిపోయిన కుమారుడు (లూకా 15:11–32).